వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం 11 ఆగష్టు 2023

# విఆర్ఏలకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాల జారి

## రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండటం వీఆర్ఏలకు అదృష్టం

## ఉద్యోగులు బాగా విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి



**(వాయిస్ టుడే ) ప్రతినిధి ఆగస్ట్ 10:** జిల్లా వ్యాప్తంగా 131 మంది గ్రామ రెవెన్యూ సహాయకులకు వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగ నియమక ఉత్తర్వులు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి, కలెక్టర్ అమోయ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండటం ప్రభుత్వ ఉద్యోగులు చేసుకొన్న అదృష్టమని వారికి అన్ని వరాల జల్లులు కురిపిస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గురువారం మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో "నిన్నటి గ్రామ రెవెన్యూ సహాయకులు – నేటి ప్రభుత్వ ఉద్యోగులు" కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 131 మంది వీఆర్ఏలకు మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ప్రజలు, ఉద్యోగుల శ్రేయస్సు కోసం పరితపిస్తుంటారని అన్నారు. అలాంటి ముఖ్యమంత్రి ఉండటం ప్రభుత్వ ఉద్యోగుల అదృష్టమని ఆయన పేర్కొన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులను సీఎం కేసీఆర్ ఎంతో పెద్ద మనస్సుతో వీఆర్ఏలుగా నియామకాలు చేస్తూ ప్రభుత్వంలో విలీనం చేయడం జరిగిందన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులుగా విధులు నిర్వహించిన సమయంలో రూ.11,500 వేతనం ఉండగా ప్రస్తుతం వీఆర్ఏలుగా ప్రభుత్వంలో విలీనం చేసినందున ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా వేతనం, ఇతర సౌకర్యాలు, వసతులు కల్పించడం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి వివరించారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇలా గొప్ప నిర్ణయాలు తీసుకోలేదు అలాగే కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ)ని ప్రభుత్వంలో కలిపారని ప్రస్తుతం గ్రామరెవెన్యూ సహాయకులను వీఆర్ఏలుగా నియమిస్తూ వారికి ప్రభుత్వంలో విలీనం చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద మనస్సుకు నిలువెత్తు నిదర్శనమని ఈ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎంతో అదృష్టవంతులని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. ప్రస్తుతం వీఆర్ఏల జీవన ప్రమాణాలు ఎంతో మారుతాయని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జిల్లాకు నూతనంగా నియామకమైన వీఆర్ఏలు వారి విధులు సక్రమంగా నిర్వహించి జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 81 ద్వారా వారి విద్యార్హతల ఆధారంగా వివిధ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్ ఆఫీసు సబార్డినేట్, హెల్పర్ లు మరియు వార్డు మెంబర్లు గా ప్రభుత్వం నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది అని తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా 225 మంది వీఆర్ఏలకు గాను జిల్లాలో 61 సంవత్సరాలు పూర్తిచేసుకున్న 56 మందికి వీఆర్ఏల కోసం త్వరలోనే ఆదేశాలు రానున్నాయని వారికి కూడా విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల నియామకం చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 131 మంది గ్రామ రెవెన్యూ సహాయకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులను పంపిణీ చేయడం జరిగిందని అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 72 మంది, ఎం.ఏ.యూడీకి 6, ఇరిగేషన్ లో 22 మంది, మిషన్ భగీరథలో 30 మంది, స్టేట్ టాక్సెస్ డిపార్ట్మెంట్ ఒకరు ఉన్నారన్నారు. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా నుంచి ఇతర జిల్లాలకు వెళ్ళిన వారి వివరాలు ఒకరు(1) యాదాద్రి – భువనగిరి జిల్లాకు, వెళ్ళగా 37 మంది హైదరాబాద్ వెళ్ళినట్లు తెలిపారు.

ఇతర జిల్లాల నుంచి మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లాకు వచ్చిన వారి వివరాలు. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లాకు 173 మంది వచ్చారని. వారిలో జనగామ జిల్లాకు చెందిన వారు 10, కామారెడ్డి జిల్లాకు చెందిన వారు 146 మంది, నల్గొండ జిల్లా నుంచి 14 మంది, కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురు(3) ఉన్నారని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రాంమోహన్జిల్లా స్థాయి అధికారులు, తహశీల్దార్లు, వీఆర్ఏలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కోసం విదేశాలకు వెళ్లేవారు నకిలి ఏజెంట్లను దగ్గర మోసపోవద్దు

**ముస్తాబాద్ ఆగస్టు 10 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలలో ఇప్పటివరకు నకిలీ ఏజెంట్లను గుర్తించి 21 కేసులు నమోదు.గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన, ఏజెంట్లను సంప్రదించే ముందు 8712656411 నెంబర్ ను సంప్రదించాలి. అని ఎస్పీ అఖిల్ మహాజన్ జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల మోసాలను అరికట్టేందుకు, కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగ, ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెన్సీల మాత్రమే ఆశ్రయించలని అన్నారు. ఉపాధి, ఉద్యోగాల కోసం విదేశాలకి నకిలి ఏజెంట్లు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉపాధి వెళ్లేవారికి కల్పిస్తామని ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న ఏజెంట్ల మీద 21 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411కి నేరుగా ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.





# ఆరి బండి వర్ధంతి

**కోదాడ టౌన్, ఆగస్టు 10(వాయిస్ టుడే.):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ అరి బండి లక్ష్మీనారా యణ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీనివాస్ లింగయ్య సైదులు నాగార్జున్ నాగరాజు లక్ష్మణ్ బద్రి తదితరులు పాల్గొన్నారు.




# గృహలక్ష్మి పథకానికి గడువును పెంచి, ప్రత్యేక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని

బిజెపి రాష్ట్ర కార్యకర్త సభ్యుడు, మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయంలో ప్రభుత్వానికి విన్నవించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. కేవలం మూడు రోజులు గడువు విధించడంతో అర్హులైన పేద ప్రజలు అవసరమైన ధ్రువీకరణ పత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బొమ్మ శ్రీరామ్ అన్నారు. బార్ షాపుల దరఖాస్తులకు 15 రోజులు గడువిచ్చి, నిరుపేదలు దరఖాస్తు చేసుకుంటున్న గృహలక్ష్మి పథకానికి కేవలం మూడు రోజుల గడువు ఇవ్వడం సరికాదన్నారు. నేటితో గడువు ముగియ నుండడంతో, ఇంకెందరో నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని, వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు స్వీకరణ గడువును పెంచి నిరుపేద ప్రజలను ఆదుకోవాలని కోరారు.

# చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



## నల్గొండఎంపీ ఉత్తమ్

**హుజూర్ నగర్ ఆగస్టు 9 ( వాయిస్ టుడే ప్రతినిధి):** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికై కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని నల్గొండ పార్లమెంటు సభ్యులు కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఢిల్లీలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై ప్రసంగించారు. చేనేత కార్మికుల డిమాండ్లకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. హ్యాండ్లూమ్ సెక్టార్, చేనేత కార్మికుల పక్షాన వారి డిమాండ్లను పార్లమెంట్ లో బైట మాట్లాడతానని హామీ ఇచ్చారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను రద్దు చేయాలని చేనేత కార్మికులకు మరియు సొసైటీలకు రుణమాఫీ ప్రకటించాలని చేనేత అభివృద్ధికి, నేత కార్మికులకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం!.

## ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్: ఎమ్మెల్యే కాలే యాదన్న



**చేవెళ్ల, ఆగస్టు 10(వాయిస్ టుడే):** శంకర్ పల్లి,చేవెళ్ల,షాబాద్ మండలలోని గ్రామాల లో పలు అనారోగ్య కారణాలతో బాధపడుతూ, వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు 2,977,500 రూ"గల విలువ గల చెక్కులను లబ్దిదారులకు చెక్కులను అందజేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం వరంలా మారిందని చేవెళ్ల నియోజకవర్గంలో ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం, సీఎం సహాయ నిధి నుండి రిలీఫ్ ఫండ్ & LOC ల ద్వారా ఆర్థిక సహాయం అందుతోందని, –వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని వారు అన్నారు.

# ప్రాథమిక పాఠశాలలకు వర్క్ బుక్స్ పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు 10. (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల విద్యాధికారి కార్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్తగా ప్రాథమిక పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు చదివే విద్యార్థులకు తెలుగు,గణితం ఇంగ్లీష్,వర్క్ బుక్స్ రావడం జరిగిందని మండల విద్యాధికారి భూక్య బన్నాజీ తెలిపారు.గురువారం రోజు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ మల్లారపు శ్రీకాంత్ రెడ్డి,సిసిఓ తుమ్మ రాజేందర్,సిఆర్పిలు పర్షరాములుగౌడ్,దేవరాజు, రాజు,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద వశాత్తు నదిలో పడి విద్యార్థి మృతి విద్యార్థి భూక్యా ప్రవీణ్‌కు నివాళి



**ముస్తాబాద్ ఆగస్టు 10 (వాయిస్ టుడే ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామానికి చెందిన భూక్యా ప్రవీణ్ నివాసానికి గురువారం వెళ్లి కేకే మహేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. భూక్యా ప్రవీణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కేకే మహేందర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ప్రవీణ్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామ మాజీ సర్పంచ్ భూక్యా ఉస్మాన్ చిన్న కుమారుడు భూక్యా ప్రవీణ్ ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో మెడిసిన్ పీ.జీ. చదువుతున్నారు.స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్ కు వెళ్ళిన భూక్యా ప్రవీణ్ ప్రమాదవశాత్తు జారీ ఫాల్ లో పడి మృతి చెందడం బాధాకరం అని కేకే మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అద్యక్షులు శ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంగు తిరుపతి జిల్లా ఎస్ టీ సెల్ అద్యక్షులు గుగులోత్ హరిలాల్ మండల నాయకులు రాజు లెంకల, కాంతయ్య, శ్రీనివాస్ నందాగిరి,తిరుపతి ,సంగు,చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు,

# సైదాపూర్ పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా పోతరాజు సుధాకర్ ఎన్నిక ...

## సుధాకర్ ఎన్నిక పట్ల పలువురి హర్షం...



**సైదాపూర్:** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా పోతరాజు సుధాకర్ ను గురువారం ఎన్నుకున్నారు.పెరిక కుల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధాన కార్యదర్శిగా కానుగంటి బుచ్చయ్య, కోశాధికారిగా పోతురాజు నరేష్ ను, ఉపాధ్యక్షులుగా చిరం శెట్టి శ్రీనివాస్,చింతం వెంకటయ్య,పోతరాజు ఈశ్వరయ్యను,కార్యదర్శిగా తిప్పని సురేష్,పోతురాజు వేణుతో పాటు మరికొంతమంది సభ్యులను మండల శాఖలో ఎన్నుకున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన కుల సంఘం బంధువులందరికీ సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. పోతరాజు సుధాకర్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూనే సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# మా వృద్ధ ఆశ్రమంలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ




**ముస్తాబాద్ ఆగస్టు 10 (వాయిస్ టుడే ప్రతినిధి):** రెడ్ల కిరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో మా ఆభాగ్యుల వృద్ధాశ్రమం లో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వృద్దులకు పంపిణీ చేసిన సందర్భంగా పెద్దలు ఆశీర్వాదాలతో చల్లగా ఉండాలని దీవించారు.వృద్ద ఆశ్రమాన్ని ఏర్పాటు చేసిన నర్సగౌడ్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెడ్ల కిరణ్ రెడ్డి, సుంచు చందు, యారపు నర్సిములు, బట్టు శ్రీకాంత్, జిల్లెల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.